ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాలలో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA
APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 54 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి మంగళవారం 24 మార్చి 2026 పేజీలు : 04 వెల : 02

# ట్రంప్ మరో గేమ్?

ట్రంప్‌పై అమెరికా రక్షణ శాఖ మాజీ కార్యదర్శి, సీఐఏ మాజీ డైరెక్టర్ లియోన్ పనెట్టా విమర్శలు సంధించారు. ప్రస్తుతం ఇరాన్‌లో నెలకొన్న సంక్షోభానికి ట్రంప్ మినహా వేరెవ్వరూ బాధ్యులు కారని వ్యాఖ్యానించారు. రెండు సమానమైన, కష్టతరమైన పరిస్థితుల మధ్య ఆయన చిక్కుకుపోయారని చెప్పారు. యుద్ధం నుంచి బయటపడే వ్యూహమేదీ ట్రంప్ వద్ద లేదని తెలిపారు. -సీఐఏ మాజీ చీఫ్

- ✶ చర్చలు ఫలప్రదం అంటూ అమెరికా అధ్యక్షుడి పోస్ట్
- ✶ ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, ఇంధన సదుపాయాలపై దాడులు వాయిదా
- ✶ నమ్మలేం..చర్చలే జరగలేదు : ఇరాన్ ప్రకటన
- ✶ పెదవి విప్పని ఇజ్రాయిల్... దాడులు కొనసాగింపు
- ✶ ఇరాన్ డీల్ కోరుకుంటోంది : ట్రంప్
- ✶ పర్షియన్ గల్ఫ్ అంతటా మైన్స్ పెడతాం
- ✶ ప్రతీకార దాడులు తీవ్రతరం చేస్తాం హెచ్చరించిన ఇరాన్
- ✶ టెహ్రాన్ లక్ష్యంగా వైమానిక దాడులు
- ✶ టెహ్రాన్ మౌలిక సదుపాయాలపై ఇజ్రాయిల్ దాడులు
- ✶ క్షిపణుల ద్వారా ఇజ్రాయిల్‌కు యుద్ధ వ్యతిరేక సందేశం
- ✶ హర్మూజ్‌ను దాటిన రెండు భారతీయ ఎల్పీజీ నౌకలు
- ✶ పాక్‌లో 200 శాతం పెరిగిన ప్రీమియం పెట్రోల్ ధర
- ✶ సముద్రయాన భద్రతకు కట్టుబడి ఉన్నాం
- ✶ అడిగితే చాలు... గ్రీన్‌లాండ్ రక్షణకు వస్తాం : ఈయూకు ఇరాన్ పోలీస్ చీఫ్ ఆఫర్
- ✶ సైనిక చర్యలను తక్షణమే ఆపాలి : చైనా




రాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధంలో సోమవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. 'ఇరాన్‌తో రెండు రోజులుగా సానుకూలంగా చర్చలు జరుగుతున్నాయి. అందువల్ల ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేస్తున్నాం.' అంటూ సోషల్ మీడియాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన పోస్టు కలకలం రేపింది.

"పశ్చిమాసియాలో కల్లోలానికి పూర్తిగా తెర దించే దిశగా ఇరాన్, అమెరికా నడుమ రెండు రోజులుగా ఫలప్రదంగా చర్చలు జరుగుతున్నాయని చెప్పేందుకు సంతోషిస్తున్నా. ఎంతో లోతుగా, సవివరంగా జరుగుతున్న ఈ నిర్మాణాత్మక చర్చలు వారమంతా కొనసాగుతాయి. తద్వారా సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నా. అందుకే ఇరాన్ విద్యుత్కేంద్రాలు, చమురు వ్యవస్థలపై ఐదు రోజుల పాటు ఎలాంటి దాడులూ చేయొద్దని మా యుద్ధ విభాగాన్ని ఆదేశించా. అయితే ఈ విరామం చర్చలు ఏ మేరకు ఫలప్రదమవుతాయనే దానికి లోబడి ఉంటుంది"
- ట్రూత్‌సోషల్ పోస్టులో అధ్యక్షుడు ట్రంప్

## ఎన్నికల ఫలితాలపై సంచలన రిపోర్ట్

- ♦ బెంగాల్ ఎన్నికల ఫలితాలపై సంచలన రిపోర్ట్
- ♦ మళ్లీ అధికారం ఎవరిదో తేల్చేసిన బెంగాలీయులు
- ♦ బీజేపీ వర్సెస్ తృణమూల్ కాంగ్రెస్
- ♦ ప్రస్తుతం దేశంలో మినీ ఎన్నికల సమరం
- ♦ ఐదు రాష్ట్రాల్లో హోరా-హోరీగా ఎన్నికల పోరాటం
- ♦ పశ్చిమ బెంగాల్‌ను చాలా సీరియస్‌గా తీసుకున్న బీజేపీ అధిష్టానం



# స్టీల్‌ప్లాంట్‌కే కాదు స్టీల్ సిటీకి పునాది వేశాం

- ● నక్కపల్లిలో కొత్తచరిత్ర తిరగరాస్తున్నాం : సీఎం చంద్రబాబు
- ● రాజయ్యపేటలో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్‌కు భూమిపూజ చేసిన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి
- ● ప్రపంచంలోనే నెంబర్‌వన్ ఉక్కు పరిశ్రమగా ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్ కాబోతోందని వెల్లడి
- ● 5,465 ఎకరాల్లో ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు
- ● ప్రాజెక్టును 2 దశల్లో పూర్తి చేస్తామని స్పష్టం
- ● 2028 డిసెంబర్ నుంచి స్టీల్ ఉత్పత్తి ప్రారంభం
- ● ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు వెళ్తున్నాం
- ● ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రికార్డు స్థాయిలో భూ సేకరణ చేశా
- ● ఇప్పటికే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించా
- ● మూడేళ్లలో 22 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా

"విశాఖలో గూగుల్ డేటా సెంటర్, నెల్లూరులో బీపీసీఎల్ రాబోతుంది. ఇప్పటికే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. మూడేళ్లలో 22 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. విశాఖను ప్రపంచస్థాయి నగరంగా చేస్తాం. విశాఖ, అమరావతి, తిరుపతిని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తాం. రేర్ ఎర్త్ మినరల్స్ హబ్‌గా విశాఖ తయారవుతుంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని జులైలో ప్రారంభిస్తాం. ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభిస్తుంది."- చంద్రబాబు, ముఖ్యమంత్రి





# మత్తులో మృగాళ్లు..!

- ✶ భాగ్యనగరంలో గంజాయి బ్యాచ్‌ల వీరంగం..!
- ✶ రెండు రోజుల్లో ఇద్దరి బలి!
- ✶ నిన్న మొన్నటిదాకా గంజాయి మత్తులో గల్లీలో వీరంగం సృష్టించిన పోకిరీలు
- ✶ హైదరాబాద్ నగరంలో రెండు రోజుల వ్యవధిలోనే రెండు హత్యలు
- ✶ హైదరాబాద్‌లో కలకలం రేపుతున్నా వరుస హత్యలు

హైదరాబాద్‌లో గంజాయి బ్యాచ్ ఆగడాలు మితిమీరుతున్నాయి. నిన్న మొన్నటిదాకా గంజాయి మత్తులో గల్లీలో వీరంగం సృష్టించిన పోకిరీలు.. ఇప్పుడు ఏకంగా హత్యలకు తెగబడుతున్నారు. కలిసి గంజాయి కొట్టిన స్నేహితుడిని హత్య చేస్తున్న బ్యాచ్‌లు కొన్ని అయితే.. గంజాయి కొడుతుండగా అడ్డుకున్న వారిపై దాడి చేసి మారుస్తున్న బ్యాచ్‌లు మరికొన్ని. హైదరాబాద్ నగరంలో రెండు రోజుల వ్యవధిలోనే రెండు హత్యలు ఈ గంజాయి కారణంగానే జరగడం ఆందోళన కలిగిస్తోంది. హైదరాబాద్‌లో వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. బంజారాహిల్స్‌లో గంజాయి మత్తులో స్నేహితుడిని కొట్టి చంపిన ఘటన ఒకటైతే.. సంతోష్‌నగర్‌లో వ్యక్తిగత తగాదాలతో హత్యకు దారి తీసిన మరో ఘటన మరొకటి. రెండు హత్యలకు కారణం.. గంజాయే కావడం విశేషం.. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో పదో తరగతి చదువుతున్న అక్షయ్ కుమార్.. గంజాయికి బానిసయ్యాడు. స్థానికంగా ఉన్న ఓ పార్కులో అక్షయ్ కుమార్ గంజాయి సేవిస్తుండగా.. అతని స్నేహితుడు రఘువీర్ అడ్డుకున్నాడు. ఇంత చిన్న వయసులో గంజాయి తాగొద్దురా.. ఆరోగ్యానికి ప్రమాదకరం అని సలహా ఇచ్చాడు.




# క్యూనెట్ కేసులో 32 మంది అరెస్ట్

- ♦ భారీగా ఒప్పంద పత్రాలు, లాప్‌టాప్‌లు, వస్తువులు స్వాధీనం
- ♦ క్యూనెట్ కేసులో 32 మందిని అరెస్ట్ చేసిన సీసీఎస్ పోలీసులు
- ♦ క్యూనెట్‌పై తెలంగాణలో 68, హైదరాబాద్‌లో 22కేసులు నమోదు
- ♦ నిందితుల నుంచి భారీగా ఒప్పంద పత్రాలు, లాప్‌టాప్‌లు, వస్తువులు స్వాధీనం

"దేశావ్యాప్తంగా కోట్ల రూపాయలు మోసం చేస్తున్న క్యూ నెట్ కేసులో కీలక వ్యక్తులను అరెస్ట్ చేశాం. క్యూనెట్ పై తెలంగాణ లో 68, హైదరాబాద్ లో 22కేసులు ఉన్నాయి. ఇటీవల మరో నాలుగు కేసులు నమోదు అయ్యాయి. స్పెషల్ బ్రాంచ్ జాయింట్ సిపి ఆధ్వర్యంలో లో దీనిపై ప్రత్యేక టీమ్ ఫామ్ చేసాంమూడు రాష్ట్రలో 27ప్రాంతాల్లో సోదాలు చేసి 32మందిని అరెస్ట్ చేసాం. ఐటీ ఉద్యోగులను సెకండ్ ఇంకమ్ పేరుతో ఎక్కువగా ఆకర్షిస్తున్నారు. గతంలో వెల్నెస్ ప్రాడక్ట్స్ అమ్మేవారు కానీ ఇప్పుడు బిస్కెట్లు, తేనే ఇతర వస్తువులు అమ్ముతున్నారు. ఐటీ ఉద్యోగులను సెకండ్ ఇంకమ్ పేరుతో ఎక్కువగా ఆకర్షిస్తున్నారు. సులభంగా డబ్బు లు సంపాదించవచ్చని ఆశజూపి అమాయకుల చెత పెట్టుబడి పెట్టిస్తున్నారు. ఈ కేసుపై ఈడీకి సమాచారం ఇస్తాము. ఐటి కంపెనీలకు కూడా లేఖలు రాశాం"
- సజ్జనార్, సీపీ

# స్టీల్‌ప్లాంట్‌కే కాదు స్టీల్ సిటీకి పునాది వేశాం

విశాఖ ఉక్కు కంటే అతిపెద్ద పరిశ్రమ రాజయ్యపేటలో ఏర్పాటు కాబోతుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో కొత్తచరిత్ర లిఖిస్తున్నామని తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఆర్సెలార్ మిత్తల్ నిప్పాన్ స్టీల్ ఫ్యాక్టరీకి సీఎం చంద్రబాబు పునాదిరాయి వేశారు. ఈ కార్యక్రమానికి సీఎంతో పాటు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలానే ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిత్తల్, ఏఎంఎన్?ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిత్తల్, నిప్పాన్ స్టీల్ ఇండియా ప్రతినిధులు పాల్గొన్నారు. అతంకుముందు సీఎం చంద్రబాబు ఎక్స్‌పీరియన్స్ జోన్ సందర్శించి, ఏఎంఎన్?ఎస్ ఇండియా స్టీల్ ప్లాంట్ మోడల్ పరిశీలించారు. అనంతరం కేంద్ర మంత్రులతో కలిసి శంకుస్థాపన ఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఆర్సెలార్ మిత్తల్ పెట్టుబడిని గొప్ప మలుపుగా అభివర్ణించారు. భారత్‌లోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ నక్కపల్లిలో ఏర్పాటు కాబోతోందని ప్రపంచంలోనే నెంబర్‌వన్ ఉక్కు పరిశ్రమగా ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్ కాబోతోందని హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం సహకారం ఉండటం వల్లే ఈ ప్లాంట్ సాధ్యమవుతోందని చెప్పారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని, ఇంక అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన చేస్తామని హామీ ఇచ్చామని ఆ ప్రకారం ఇచ్చిన హామీలను 20 నెలల్లో పూర్తి చేశామని వెల్లడించారు.

**రికార్డు స్థాయిలో భూ సేకరణ:** ఏ పని తలపెట్టినా బేషరతుగా మద్దతిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు, ఇంక ఈ ప్రాజెక్టు తీసుకొచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేసిన లోకేశ్‌కు అభినందనలు తెలుపుతున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. 5,465 ఎకరాల్లో ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతోందని దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. ఈ ప్రాజెక్టును 2 దశల్లో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ రోజు స్టీల్‌ప్లాంట్‌కే కాదు స్టీల్ సిటీకి పునాది వేశామని అన్నారు. 2028 డిసెంబర్ నుంచి స్టీల్ ఉత్పత్తి ప్రారంభమవుతుందని ఈ ప్లాంట్ ద్వారా ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయని వెల్లడించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు వెళ్తున్నామని అలానే ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రికార్డు స్థాయిలో భూ సేకరణ చేశామని సీఎం తెలిపారు.

దేశంలోనే పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానమని ఇక్కడ ఉన్నన్ని వనరులు ఎక్కడా లేవని సీఎం చెప్పారు. అద్భుత విజయాలకు పెట్టుబడిదారులు ఏపీని కేంద్రంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని మూడేళ్లలో 22 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. విశాఖను ప్రపంచస్థాయి నగరంగా చేస్తామని ఇంక విశాఖ, అమరావతి, తిరుపతిని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తామని వివరించారు. రేర్ ఎర్త్ మినరల్స్ హబ్‌గా విశాఖ తయారవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు.

**మాలో విశ్వాసాన్ని పెంచింది:** స్టీల్‌ప్లాంట్ భూమిపూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఏపీలో పెట్టుబడులు పెడుతున్న స్టీల్ ప్లాంట్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ద్వారా లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఉత్తరాంధ్ర ప్రజలకు అధికంగా అవకాశాలు వస్తాయని అన్నారు. ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడులు మాలో విశ్వాసాన్ని పెంచిందని తెలిపారు. లక్ష్మీమిత్తల్‌ను ఒప్పించి పెట్టుబడులు తీసుకురావాలంటే చంద్రబాబు వల్లే సాధ్యమని కొనియాడారు. అత్యాధునిక సాంకేతికతతో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు.

అనంతపురంలో కియా పరిశ్రమ ద్వారా ఆ ప్రాంత రూపురేఖలే మారిపోయాయని అలానే ఈ స్టీల్‌ప్లాంట్ ద్వారా ఈ ప్రాంత దిశాదశ మారుతుందని అన్నారు. రూ.1.30 లక్ష కోట్ల పరిశ్రమకు భూమిపూజ వేయడం సంతోషంగా ఉందని చెప్పారు. మేం అధికారంలోకి వచ్చాక పెట్టుబడులకు సానుకూలత కల్పించామని రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకుంటేనే పెట్టబడులు సాధిస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ పెట్టుబడులు వచ్చాయని పవన్ కల్యాణ్ తెలిపారు.

## కావలి వన్ టౌన్ పోలీసులకు కుక్కతో కరిపించారంటూ ఫిర్యాదు..



**కావలి :విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** కావలి పట్టణంలోని ఓ హోటల్ యజమాని తమను కుక్కతో కనిపించాలంటూ ఆదివారం బాలం రెడ్డి కుమార్ స్వామి. వాకా సుధాకర్ రెడ్డి లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు. భోజనం చేసేందుకు హోటల్ వద్దకు వెళ్లారు. ముందుగా ఆర్డర్ చేసిన వంటకాలు లేవంటూ సిబ్బంది చెప్పడంతో అభ్యంతరం తెలిపారు. అనంతరం కౌంటర్ వద్ద బిల్లు చెల్లించే సమయంలో యజమానితో గొడవ జరిగింది . దీంతో ఆయన నిత్యం అక్కడే ఉండే కుక్కలకు సైగ చేయగా ఓ కుక్క వచ్చి వారిద్దరిని కరవడంతో గాయాల పాలయ్యారు. ఆ మేరకు బాధితులు ఫిర్యాదు చేయగా సీఐ ఫిరోజ్ విచారణ చేస్తున్నారు పాత కక్షల నేపథ్యంతో తనపై దాడి చేశారంటూ రాజేందర్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ సమీక్ష సమావేశం



**కందుకూరు (విజ్ఞాన్ రిపోర్టర్)** సోమవారం నుండి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నుండి తీరం వెంబడి 22 కి.మీ లోబడి గస్తీ పడవను పూర్తి సెక్యూరిటీతో ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్ తెలియజేశారు ఆదివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఎస్. ఆర్ .శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మత్స్యశాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్ మత్స్యశాఖ అధికారులు పోలీసు మరియు రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్పటినుంచో మన రాష్ట్రంలోని టెరిటోరియల్ వాటర్ లోకి చొరబడి పాండిచ్చేరి మరియు తమిళనాడు నుంచి హై స్పీడ్ మరబోట్లు ద్వారా మత్స్య సంపదను తీసుకువెళ్లడం జరుగుతున్నదని దానిని నివారించేందుకు టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎప్పటినుంచో ఈ వివాదం ఉన్నదని, శాఖల మధ్య సమన్వయ లోపం ద్వారా కొంత జాప్యం ఏర్పడిందని దాని నివారించి నేడు మెరైన్ పోలీసు నుంచి ఒకళ్ళు రెవెన్యూ మరియు మత్స్య శాఖ నుంచి ఒకరు అటవీ శాఖ నుంచి ఒకరు మరియు స్థానిక ఫిషర్మెంట్ సొసైటీ నుంచి ఒకరితో వెరసి నలుగురితో టాస్క్ ఫోర్స్ టీమ్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ టాస్క్ ఫోర్స్ టీము రేపటి నుంచి పూర్తి రక్షణ వలయంలో తీరం వెంబడి గస్తీని ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు ప్రభుత్వ సంపదను పరిరక్షించుటలో భాగంగా తీరం నుంచి 22 కిలోమీటర్లు వరకు మన సముద్ర జలాలు ఉంటాయని దాని పరిధిలోపలనే శ్రీహరికోట నుంచి బాపట్ల వరకు నిరంతరం గస్తీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎస్పీ అజిత వేజెండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ జేడీ శాంతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఫలితాలపై సంచలన రిపోర్ట్

ప్రస్తుతం దేశంలో మినీ ఎన్నికల సమరం జరుగుతోంది. ఐదు రాష్ట్రాల్లో హోరా-హోరీగా ఎన్నికల పోరాటం జరుగుతోంది. తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, అస్సాం, పశ్చిమ బెంగాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. అయితే మిగతా నాలుగు రాష్ట్రాలు ఒకెత్తు అయితే పశ్చిమ బెంగాల్ మాత్రం మరోకెత్తు అని చెప్పక తప్పదు. బీజేపీ అధిష్టానం పశ్చిమ బెంగాల్‌ను చాలా సీరియస్‌గా తీసుకుంది. ఈసారి ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని వ్యూహాలు రచిస్తోంది. మరోవైపు అధికారాన్ని నిలబెట్టుకోవాలని తృణమూల్ కాంగ్రెస్ కూడా ప్రతి వ్యూహం రచిస్తోంది. ఇలాంటి కీలక సమయంలో సంచలన సర్వే రిపోర్ట్ వెలుగులోకి వచ్చింది. ఈసారి ఏ పార్టీ అధికారంలోకి రాబోతోంది?.. బెంగాల్ పీఠాన్ని ఎవరి దక్కించుకోబోతున్నారో సర్వే తేల్చేసింది. వోట్‌వైబ్ సర్వే సంస్థ ఎన్నికల ముందు జరిపిన సర్వే ప్రకారం.. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పశ్చిమ బెంగాల్‌లో మరోసారి అధికారం చేపట్టనుందని తేల్చి చెప్పింది. 294 మంది సభ్యులున్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో 184 నుంచి 194 సీట్లను గెలుచుకోవచ్చు అని అంచనా వేసింది. ఇక 2021 నాటి సత్తాను కొనసాగిస్తూ బీజేపీ 98-108 సీట్లను కైవసం చేసుకునే అవకాశం ఉందని.. కానీ మమత ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు అవసరమైన సంఖ్యను మాత్రం సాధించలేదని స్పష్టం చేసింది. ఇక తదుపరి ముఖ్యమంత్రిగా ర్యాంకింగ్‌లో మమతా బెనర్జీ 48.5 శాతం మద్దతుతో అగ్రస్థానంలో ఉండగా.. ఆ తర్వాతి స్థానంలో బీజేపీకి చెందిన సువెందు అధికారి 33.4 శాతం మద్దతుతో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి అధిర్ రంజన్ చౌదరి, మహమ్మద్ సలీం (సీపీఎం) వరుసగా 3.7 శాతం, 4.3 శాతం మద్దతుతో చాలా వెనుకబడి ఉన్నారు. 65.5 శాతం మంది మద్దతుతో ముస్లిం సమాజం మమతకు బలమైన ఓటు బ్యాంకుగా ఉండగా.. షెడ్యూల్డ్ తెగలు (53.4 శాతం), అగ్రవర్ణ హిందువులు (43.7 శాతం) సువెందు అధికారి వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక మమతకు పురుషులు 47.6 శాతం, మహిళా ఓటర్లు 49.4 శాతం మద్దతు ఇస్తున్నారు. పురుషుల కంటే మహిళలే కొంచెం ఎక్కువ మద్దతు ఇస్తున్నారు. ఇక మమతపై 37.2 శాతం మంది నిరుద్యోగం ప్రధాన సమస్యగా ఉందని వ్యతిరేకత వ్యక్తమైంది. ఇక కాంగ్రెస్, లెఫ్ట్ ఫ్రంట్ సహా ఇతర పార్టీలు 1--3 సీట్లు మాత్రమే దక్కించుకునే అవకాశం ఉందని పేర్కొంది. సర్వే ప్రకారం.. 2024 లోక్‌సభ ఎన్నికల ట్రెండ్‌ను కొనసాగిస్తూ తృణమూల్ 41.9 శాతం ఓట్లను, బీజేపీ 34.9 శాతం ఓట్లను దక్కించుకునే అవకాశం ఉందని వెల్లడించింది. ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోని వారి శాతం 13 శాతంగా ఉంది. ఇది ఒక కీలకమైన హెచ్చుతగ్గులుగా సూచిస్తుంది. ఇక వర్గాల వారీగా చూస్తే.. ముస్లింలలో తృణమూల్‌కు (57.6 శాతం), ఎస్టీల్లో బీజేపీకి (51 శాతం) బలమైన మద్దతు ఉన్నట్లు తెలుస్తోంది. మతువా వర్గంతో సహా ఎస్సీ/దళిత ఓటర్లు చీలిపోయారు. వీరిలో 43 శాతం మంది బీజేపీకి, 39.5 శాతం మంది తృణమూల్‌కు మద్దతు ఇస్తున్నారు. వామపక్షాలు, కాంగ్రెస్ కలిసి కేవలం 7.7 శాతం ఓట్లను మాత్రమే పొందుతున్నాయి. ఇక సస్పెండ్ అయిన టీఎంసీ ఎమ్మెల్యే హుమాయున్ కబీర్ ఎన్నికల బరిలోకి దిగడంతో తృణమూల్ ముస్లిం ఓట్ల వాటా తగ్గే అవకాశం ఉందని 40.7 శాతం మంది ప్రతివాదులు భావిస్తున్నారు. మరోవైపు ఆయనకు బీజేపీ మద్దతు ఉందని 24.6 శాతం మంది నమ్ముతున్నారు. ఈ నిర్ణయం వెనుక తృణమూల్ ఉందని కేవలం 4.5 శాతం మంది మాత్రమే భావిస్తున్నారు.

# క్యూనెట్ కేసులో 32 మంది అరెస్ట్

పిరమిడ్ తరహాలో మల్టీలెవల్ మార్కెటింగ్ చేస్తూ అధిక లాభాలు వస్తాయని అమాయకులను మోసం చేస్తున్న క్యూనెట్ సంస్థపై పోలీసులు మరోసారి కొరడా ఝుళిపించారు. తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు వివరాలను మీడియా సమావేశంలో సీపీ సజ్జనార్? వెల్లడించారు.

**క్యూనెట్? కేసులో 32 మంది అరెస్టు:** దేశవ్యాప్తంగా కోట్ల రూపాయలు మోసం చేసిన క్యూనెట్ సంస్థ కేసులో 32 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మూడు రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించి వారిని అరెస్టు చేసినట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. క్యూనెట్‌పై తెలంగాణలో 68, హైదరాబాద్‌లో 22 కేసులు ఉన్నట్టు సజ్జనార్ చెప్పారు. మొత్తం 27చోట్ల సోదాలు చేసి 32 మందిని అరెస్ట్ చేశారు. వీరిలో 11మంది మహిళలు ఉండగా నిందితుల నుంచి భారీగా ఒప్పంద పత్రాలు, లాప్‌టాప్‌లు, వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టార్గెట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని వెల్లడించారు. మోసపోయిన ఉద్యోగుల్లో ప్రముఖ ఐటి కంపెనీల వాళ్లే అధికంగా ఉన్నారని పేర్కొన్నారు.

**క్యూనెట్ గుట్టురట్టు చేసిన పోలీసులు :** స్కీమ్ చేరే ముందు సంస్థ పేరు చెప్పకుండా అఫిడవిట్ పై సంతకాలు చేయించుకుంటున్నారు. 4లక్షలు కట్టి స్కీమ్ లో చేరిన తర్వాత ఇతరులను చేరిస్తేనే లాభాలు ఇస్తామని మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల మరో నాలుగు కేసులు నమోదు కాగా వాటి దర్యాప్తుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# మత్తులో మృగాళ్లు..!

ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం తలెత్తి.. గొడవగా మారింది. ఇప్పటికే గంజాయి మత్తులో ఉన్న అక్షయ్ ఒక్కసారిగా.. రఘువీర్‌పై దాడి చేశాడు. తలపై బలంగా కొట్టడంతో.. రఘువీర్ కింద పడిపోయాడు. అదే సమయంలో రఘువీర్‌కి ఫిట్స్ వచ్చింది. కాసేపటికి రఘువీర్ స్పాట్‌లోనే చనిపోయాడు. ఘటన సమయంలో అక్కడ మరో ముగ్గురు యువకులు ఉన్నట్లు గుర్తించారు పోలీసులు. నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించారు పోలీసులు. ఈ నలుగురిలో ఇద్దరు మైనర్లు ఉన్నట్లు సమాచారం.

రెండు రోజుల వ్యవధిలోనే సంతోష్‌నగర్ పరిధిలో మరో హత్య సంచలనం సృష్టించింది. మోయిన్‌బాగ్ నాలా సమీపంలో సయ్యద్ లయీక్ దారుణ హత్యకు గురయ్యాడు. సయ్యద్ లయీక్‌కి పరిచయం ఉన్న వ్యక్తే ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. వ్యక్తిగత విభేదాల కారణంగా సయ్యద్‌ను హతమార్చినట్లు నిందితుడు విచారణలో ఒప్పుకున్నాడు. హత్యకి పాల్పడ్డ నిందితుడు.. గంజాయి మత్తులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గంజాయి మత్తులో ఉండడం కారణంగానే.. చిన్న గొడవ కూడా పెద్దగా అనిపించి.. స్నేహితుడైన సయ్యద్ లయీక్‌ను హత్య చేశాడు నిందితుడు. నగరంలో జరుగుతున్న వరుస హత్యలు.. దాడులు.. గ్యాంగ్ వార్‌లు.. వంటి ఘటనలకు కారణం గంజాయి అవడంతో పోలీసులు మరింత అలర్ట్ అయ్యారు. ప్రతి ఏరియాలో ఉండే గంజాయి బ్యాచ్‌లపై నిఘా పెట్టారు. మున్సిపల్ గ్రౌండ్‌లు, పబ్లిక్ పార్కులు.. నిర్మానుష్య ప్రదేశాలలో ప్రత్యేక టీమ్‌లతో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. గతంలో గంజాయి కేసుల్లో బుక్ అయిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టారు పోలీసులు.

# ఘనంగా టీడీపీ పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకారం

## -కందుకూరు నుంచి భారీగా హాజరైన తెలుగు తమ్ముళ్లు



పార్టీ కార్యాలయంలో అటహాసంగా జరిగింది. కందుకూరు నియోజకవర్గం నుంచి కమిటీకి ఎంపికైన పలువురు నేతలు... పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఉన్నం వీరాస్వామి (పోకూరు), అధికార ప్రతినిధిగా చదలవాడ కొండయ్య (కందుకూరు) కార్యనిర్వాహక కార్యదర్శులుగా షేక్ రూబీ (కందుకూరు), మద్దసాని మహేంద్ర (ఆత్మకూరు), కార్యదర్శిగా దార్ల యలమందమ్మ (ఉలవపాడు) చేత.... పార్లమెంట్ కమిటీ అధ్యక్షుడు బీద రవిచంద్ర ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమకు కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ, రాబోయే ఎన్నికల్లో మళ్ళీ నాగేశ్వరరావు గెలుపు కోసం, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు. కందుకూరు నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై, నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఉలవపాడు మండల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నాయకులు వడ్డేళ్ళ రవిచంద్ర, రాయపాటి శ్రీను, షేక్ గౌస్ బాషా, గడ్డం మాలకొండయ్య, పసుపులేటి రమణయ్య, సయ్యద్ జాకీర్, పొడపాటి మాధవ, కందగడ్ల వరుణ్, చిరుతోటి గిరిబాబు, పర్సు నాగేశ్వరరావు, చెవూరి రమేష్, చదలవాడ ఇమ్మనియేలు, పోలుబోయిన శ్రీను, లక్కంరాజు నరేష్, చక్రవర్తుల విజయ్ కుమార్, అమ్మనబ్రోలు రమేష్, యనమల రామారావు, అమ్మనబ్రోలు మాధవ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ విందుకు హాజరైన ఎమ్మెల్యే నాగేశ్వరరావు



**కందుకూరు ( విజ్ఞాన్ రిపోర్టర్)** రంజాన్ పండుగను పురస్కరించుకుని, కందుకూరు పట్టణంలోని విక్కిరాలపేట రోడ్డులోగల పట్టణ మొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ షేక్ సలాం ఇంట్లో శనివారం రాత్రి ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఇతర నాయకులు విందులో పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే కి సలాం కుటుంబ సభ్యులు స్వాగతం పలుకగా... వారికి ఆయన రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విందులో మత పెద్దలతో పాటు నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాదు, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, టిడిపి నేతలు వడ్డెళ్ళ రవిచంద్ర, చుండూరి శ్రీను, షేక్ సలాం, షేక్ ఖలీల్, నజీర్, ఖాదర్ వలీ, తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచార గృహ నిర్వాహకులపై కేసు నమోదు చేసిన ఎస్సై



**కందుకూరు విజ్ఞాన్ పత్రిక** గత కొన్ని రోజులుగా కందుకూరు పట్టణం ఉప్పుచెరువు ప్రాంతంలోని ఒక ఇంటి వద్ద వ్యభిచారం జరుగుతుందన్న సమాచారం రావడంతో ఆదివారం కందుకూరు పట్టణ ఎస్సై పులి శివ నాగరాజు తన సిబ్బందితో కలిసి సదరు వ్యభిచారం జరుగుతున్న ఇంటి పై దాడి చేసి ఐదుగురు మహిళలను మరియు ఇద్దరు విటులను అదుపులోకి తీసుకొని వారిని పోలీస్ స్టేషన్ కి తరలించి వారిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం ధార భోగాపురం గ్రామానికి చెందిన ప్రకృతి కుమారి



**విజ్ఞాన పత్రిక రాంబిల్లి రిపోర్టర్** అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని అప్పరాయుడుపాలెం పంచాయతీ, దరబోగాపురం గ్రామానికి చెందిన పక్కుర్తి కుమారి (43 సంవత్సరాలు), కూలీ పనికి వెళ్తుండగా 23-03-2026 ఉదయం సుమారు 06:40 గంటల సమయంలో విషపూరిత పాము కాటు వేసిన ఘటన జరిగింది. వెంటనే ఆమె భర్త పక్కుర్తి కొండబాబు గారు యెలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం సుమారు 09:30 గంటలకు ఆమె మృతి చెందింది. ఈ ఘటనపై భర్త ఫిర్యాదు మేరకు రాంబిల్లి పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.52/2026 ఖ/ం 194 దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# యువకులపై కత్తులతో దాడి..!

**-సి ఏ యం సెంటర్ లో ఘర్షణ..!**
**-ముగ్గురు కీ కత్తి పోట్లు..!**



**నెల్లూరు..మర్చి. 23/(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి )** నెల్లూరునగరంలో మళ్ళీ కత్తులు దూసుకున్నాయి ఒక వివాదం లో ముగ్గురు యువకులు కత్తి పోట్ల కు గురైన ఘటన చోటు చేసుకుంది..దింతో ఒక్కసారి గా మూలపేట ప్రాంతం ఉలిక్కి పడింది.. వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం రాత్రి సూడో దాయాల ఆట ఆడుతున్న వారికీ డబ్బులవిషయమై వివాదం చలరేగి గొడవ పెద్దది కావడం తో పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్ కు చెందిన షేక్, అబ్దుల్,కోటమిట్ట మెకలైన్స్ రోడ్డు కు చెందిన జలాల్, ఆలీ,ల పై తౌసిక్ మరో కొందరు కలిసి దాడి చేసారని తెలుస్తుంది, ఈ ఘర్షణ లో అబ్దుల్, ఆలీ, జాలాల్ లు కట్టిపోట్లకు గురైయ్యారు సమాచారం అందుకున్న చిన్న బజారు పోలీస్ స్టేషన్ సిఐ కోటేశ్వరరావు ఘటన స్టలం కు చేరుకొన్ని విచారణ చేపట్టారు గాయపడ్డ వారు ప్రభుత్వఆసుపత్రి తదుపరి మెడికోర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నరు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. రౌడీల పై కఠిన చర్యలు... సీఐ కోటేశ్వరరావు.ఆదివారం రాత్రి జరిగిన ఘటన పై విచారణ చేసి వెంటనే సంబంధిత వ్యక్తుల పై హత్య యత్నం 307,కేసు నమోదు చేశామని తెలిపారు. రంజాన్ కు ముందు ఇరు వర్గాల మధ్య సూడో ఆట అమ్మాయి ల విషయం లో గొడవ లు ఉన్నాయని వీటిని మనసులో పవట్టుకొని ఇలా చేసారని చిన్న బజారు సీఐ చిట్టెం కోటేశ్వరరావు తెలిపారు.. త్వరలో నే అందరిని పట్టుకుంటామని తెలిపారు... ఇక నుంచి రౌడిజం చేసిన రాత్రి పదకొండు తర్వాత రోడ్ల పై కనిపిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు...

# నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం



కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ్ కుమార్, డి.పి.ఓ వసుమతి,సర్వ్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి కృష్ణ కుమార్ , డిపిఓ లీలారాణి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు మరియు పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రతి జిల్లా అధికారి ఈ పి టి ఎస్ పోర్టల్ లో వివరాలను అప్లోడ్ చేయాలని ఇప్పటికీ చాలామంది అధికారులు అప్లోడ్ చేయడం లేదని ఆయన అన్నారు. మొదలుపెట్టనివాళ్లు ఈపిటిఎస్ పోర్టల్ లో మొదలుపెట్టి వివరాలను అప్లోడ్ చేయాలని ఆయన తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీల స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతోపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజాపిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసి అర్జీల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. తొలుత సదరు ఏర్పాటులను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి సిబ్బంది తగు సూచనలు సలహాలు అందించి పిర్యాదు దారులను ఎక్కువ సేపు నిలబడనీయక వారికి అవసరమైన అన్ని పనులను సజావుగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు. తొలుత వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు..

# భగత్ సింగ్ త్యాగం యువతకు ఆదర్శం

**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్**
**-గూడూరులో ఘనంగా భగత్ సింగ్ 95వ వర్ధంతి**




**గూడూరు :** భగత్ సింగ్ త్యాగం యువతకు ఆదర్శమని, ఆయన ఆశయాలు కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్. ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గూడూరు సీపీఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23 అతి చిన్న వయసులోనే ఉరికంభాన్ని ముద్దాడిన స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అని కొనియాడారు. భగత్ సింగ్ ఉరికంబాన్ని కూడా లెక్క చేయకుండా దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు అన్నారు. భారతమాతకు దాస్య విముక్తి కలిగించే పోరాటంలో తెల్ల వాడి గుండెలను చీల్చి చెండాడిన వీరుడన్నారు. స్వతంత్రం కోసం పార్లమెంట్ లో పొగ బాంబు వేసి ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినాదించారుని గుర్న?చేశారు. ప్రస్తుతం యువత మాదక ద్రవ్యాలకు బానిసై జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని, దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా విడిచిన సమరయోధులను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మంచి మార్గంలో నడిచి, యువత మేధాశక్తి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, సీపీఐ పట్టణ కన్వీనర్ సునీల్, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కే. నారాయణ, ప్రజా నాట్యమండలి నాయకులు బి.గోపాల్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

# పొదలకూరు మండలం శబరిమల అయ్యప్ప సేవా సమాజం కోర్ కమిటీ మీటింగ్




పొదలకూరు మండలం శబరిమల అయ్యప్ప స్వామి సేవా సమాజం ూూూ వారు కేరళ శబరిమల అయ్యప్ప స్వామి దేవస్థానం వారి మీటింగ్ కి 23 వ తేది సోమవారం తిరుపతి లో కోర్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఇ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచేసిన ూూూ నేషనల్ జనరల్ సెక్రెటరీ నాయిని బుచ్చిరెడ్డి గారు మాట్లాడుతూ ూూూ 18 రాష్ట్రము లో పని చేస్తుంది అన్ని చెప్పేరు ఆంధ్రప్రదేశ్లో కూడా రాయలసీమ జిల్లాల లో కోర్ కమిటీ మరియు కోస్తా జిల్లాల లో కోర్ కమిటీ ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు ఈ కమిటీ లో ఉన్న వారు ఆంధ్రాప్రదేశ్ లో ఉన్న 26 జిల్లాలకు జిల్లా అధ్యక్షులను మరియు మండల అధ్యక్షులను 21 మందితో పూర్తి టీముని ఏర్పాటు చేయమని కోర్ కమిటీకి తెలపడం జరిగినది ఈ కార్యక్రమాకి నెల్లూరు జిల్లా నుండి చొప్ప వెంకటేశ్వర్లు గారు, భూతు రాజా గారు, మస్తాన్ రెడ్డి గారు పాల్గొన్నారు ఇ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల వెంకయ్య గారు ఆధ్వర్యంలో నిర్వహించారు

# తృప్తిగా జీవించు!

మనిషి బాధ కలిగితే
మన మనసులో ఉండే
వాళ్ళకి చెప్పుకోవచ్చు
మన మనసులో ఉన్న వాళ్ళే
బాధ పెడితే ఆ బాధను
ఎవరికి చెప్పుకోవాలి?
మనుషులకు దూరంగా ఉండాలి
మనసులకు దగ్గరగా ఉండాలి.

విషాన్ని ఎన్నిసార్లు వడపోసినా
అది అమృతం అవుతుందా?
అలాగే మనల్ని అర్థం చేసుకోలేని
అటువంటి వాళ్ళకోసం
మనం ఎంత మంచి చేసినా
అది వాళ్ళకు అస్సలు అర్థంకాదు
అలాంటప్పుడు దూరంగా ఉండడమే
ఎంత దూరంగా ఉంటే అంత మంచిది
అటువంటి వాళ్ళకు మనం
జీవితాన్ని దారపోసినా వ్యర్థమే!

అందుకే... నీ ఆనందాన్ని నీలోనే
వెతుక్కునే అలవాటు చేసుకో!
అలా ఉన్నప్పుడే నీ మీద నీకు
ఒక నమ్మకమైనా కలుగవచ్చును
ఎవరు లేకున్నా నీకు నువ్వే తోడుగా
కనీసం చిన్న ఆత్మ సంతృప్తి
ఎల్లప్పుడూ నీతోనే ఉంటుందనే
నమ్మకంతోనైనా జీవించు!



**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

# నెల్లూరు జిల్లా పొదలకూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి రోగులకు ఆక్సిజన్ అందుచే మిషన్ వితరణ



**విజ్ఞాన పత్రిక పొదలకూరు** పొదలకూరు పట్టణం లో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రానికి చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఆరోగ్యం దృష్ట్యా వందల కొద్ది జనాభా వస్తూ ఉంటారు అలాంటివారికి మన వంతు సహాయం చేయాలని ఆలోచనతో పొదలకూరు పట్టణానికి సంబంధించిన తన్నీరుచిన్న మస్తానయ్య కుమారుడు తన్నీరు సాయి చందు మరియు కోవూరు సన్నీ పొదలకూరు లో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఆక్సిజన్ మిషన్ విచారణగా ఇవ్వడం జరిగింది ప్రతిరోజు ఈ హాస్పిటల్ కు వచ్చే రోగుల దృష్టిలో పెట్టుకొని ఎవరైతే పరికరాన్ని విరాళంగా అందించడం జరిగింది . ఈ పరికరాన్ని అందించిన వారిని గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది వారికి కృతజ్ఞత తెలియజేశారు

# కూటమి ప్రభుత్వంలో వింత ఆచారం అవలంబిస్తున్నారు

**-రాష్ట్ర వైఎస్ఆర్సిపి పార్టీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్. ఎలమంచిలి మాజీ ఎంపీపీ బోదేపు గోవింద్**



**రాంబిల్లి రిపోర్టర్**
సోమవారం ఎలమంచిలి పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర టైగర్. మాజీ మంత్రివర్యులు. పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ గుడివాడ గున్నాధరావు విగ్రహాన్ని ధ్వంసం చేయడం అమానుషం అన్నారు. ఉత్తరాంధ్రలో ఎన్నడూ లేని వింత పోకడ అవలంబిస్తున్నారని ఆరోపించారు. 20వ తేదీ న తగరంపూడి లో ఉన్న గుడివాడ గున్నాధరం విగ్రహం రెండు చేతులు విరగొట్టడం దుశ్చర్యకు పాల్పడ్డారన్నారు. ఉత్తరాంధ్రలో మతాలకు కులాలకు అతీతంగా రాజకీయ వ్యక్తిగా గుర్తుపు పొందిన వ్యక్తి అన్నారు. వైయస్సార్ పాలనలో ఎన్నడు ఇటువంటి దుశ్చర్యలు జరగలేదన్నారు. విగ్రహం ధ్వంసం చేసిన ఆకతాయిలను పోలీసులు పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోద్దపు ఎర్రయ్య దొర. వైస్ చైర్మన్ లు బెజవాడ నాగేశ్వరరావు. అరేపు గుప్తా. మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధరావు. కౌన్సిలర్ దూది నరసింహమూర్తి. వైయస్ఆర్ సీపీ నాయకులు పిల్ల త్రినాధరావు. ఎడ్ల వాసు. పడాల నాని తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా ప్రాంత మత్స్యకారుల సంరక్షణ కోసం తమిళనాడు, పుదుచ్చేరి ప్రాంతాల దాడులనెదుర్కొనేందుకు ఎందాకైనా సిద్ధం

**-మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**
**- మత్స్యకారులకు సంపూర్ణ అండగా చీణూ కూటమి ప్రభుత్వం..!**
**- మత్స్యకార వర్గాల చిరకాల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అధికార యంత్రాంగం మాస్టర్ ప్లాన్..!**
**- మత్స్యకారుల సమస్య పై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారు ప్రత్యేక దృష్టి..! అన్ని విధాలుగా ఆదుకుంటాం..!**
**-రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఉద్ఘాటన..!**
**- నెల్లూరు జిల్లా కలెక్టరేట్లో అధికారులతో సమీక్షించిన మంత్రి ఆనం**

**విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ మార్చి 23** రాష్ట్రంలోని తీర ప్రాంత మత్స్యకార సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, శాశ్వత పరిష్కారానికై గట్టి చర్యలకు ఉపక్రమించినట్లు రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ అజితా వేజెండ్ల, శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ తదితర నాయకులతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మత్స్యకార సమస్యలపై సుదీర్ఘంగా సమీక్షించారు. అనంతరం మంత్రి ఆనం మీడియాతో మాట్లాడుతూ తీర ప్రాంతంలోని మత్స్యకారులకు చిరకాలంగా పోరుగు రాష్ట్రాలైన తమిళనాడు, పుదుచ్చేరిల తో సమస్యలు ఉన్నాయని, వాటికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మన రాష్ట్ర మత్స్య సంపదను పోరుగు రాష్ట్రాలకు చెందిన మత్స్యకారులు హై పవర్ బోట్ల సహాయంతో దోచుకుంటున్న నేపథ్యంలో, ఇతర రాష్ట్రాలకు చెందిన బంధించిన నాలుగు బోట్లను గుర్తు తెలియని వ్యక్తులు విడుదల చేయించిన వైనం జిల్లా మత్స్యకారుల ఆవేదనకు కారణమైందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి సముద్ర జలాలపై గస్తీ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుందన్నారు. ఈ దిశగా వివిధ శాఖల అధికారులు ఇప్పటికే ప్రయోగాత్మకంగా గస్తీ బోటు ను పరీక్షించారన్నారు. మెరైన్ పోలీస్, అటవీ, మత్స్య శాఖ,



అగ్నిమాపక శాఖ లకు చెందిన అధికారులతో రెండు బోట్లు 24ఇ7 విధానంలో సముద్రంలో ఏప్రిల్ 14 వరకు గస్తీ తిరుగుతాయన్నారు. ఏప్రిల్ 15 నుండి రెండు నెలలపాటు వేట నిషేధం అమల్లోకి వస్తున్నందున, ఈలోపు మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అందుకనుగుణంగా ముఖ్యమంత్రి ఆదేశాలతో రాష్ట్రస్థాయి ప్రత్యేక బృందం మంగళవారం జిల్లా కు విచ్చేస్తుందన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక బృందంతో సమావేశమై చర్చించి ప్రభుత్వానికి ఆచరణాత్మక నివేదిక సమర్పిస్తుందన్నారు. జిల్లాలోని మత్స్యకారులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా ఉండే మత్స్యకారులకు తోడుగా ఉంటామని మంత్రి ఆనం ఉద్ఘాటించారు. మూడు రాష్ట్రాల చెందిన సమస్య అయినందున కేంద్రానికి సైతం నివేదిక అందించి శాశ్వత పరిష్కారం కొరకు తీవ్ర ప్రయత్నాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నాయకులు గిరిధర్ రెడ్డి, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శాంతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో ఘనంగా మండల ప్రజా పరిషత్ నూతన భవనమును ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల..!

**ఉదయగిరి విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ మార్చి 23** ఉదయగిరి పట్టణంలో మండల ప్రజా పరిషత్ నూతన కార్యాలయ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ , జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొని నూతన భవనాన్ని ప్రారంభించారు. ఆధునిక సౌకర్యాలు, పరిపాలనా అవసరాలకు అనుగుణంగా నిర్మించబడిన ఈ కార్యాలయం మండల అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ నూతన భవనం మొత్తం రూ.83.68 లక్షల వ్యయంతో నిర్మించబడింది. ఇందులో జిల్లా పరిషత్ గ్రాంట్ నుంచి రూ.36.20 లక్షలు, అలాగే మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా మిగతా నిధులను వినియోగించి భవన నిర్మాణం చేపట్టారనీ, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని, కార్యనిర్వహణలో సౌలభ్యం కల్పించేలా, అధికారులకు మరియు ప్రజలకు అనుకూలమైన విధంగా ఈ కార్యాలయాన్ని అధునాతన హంగులతో తీర్చిదిద్దడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, మండల అభివృద్ధికి కేంద్రబిందువుగా నిలిచే మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఇలాంటి ఆధునిక భవనంలో కార్యకలాపాలు నిర్వహించడం ఎంతో శుభపరిణామమని అన్నారు. పరిపాలనా వ్యవస్థ బలోపేతానికి, ప్రజలకు సేవలు మరింత వేగవంతంగా అందించడానికి ఇలాంటి మౌలిక



వసతులు ఎంతో అవసరమని పేర్కొన్నారు. "కార్యాలయాలు బాగుంటేనే పరిపాలన కూడా అంతే పారదర్శకంగా, సమర్థవంతంగా ఉంటుంది" అని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే అధికారులు, సిబ్బంది కార్యాలయాన్ని పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచుకోవడం తమ బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగేలా ప్రతి ఉద్యోగి సేవాభావంతో, వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, సిబ్బంది, పార్టీ నాయకులు, స్థానిక ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నందిగుంట పాఠశాలలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆకస్మిక తనిఖీలు..!

**-మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే సురేష్..!**
**-విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కాకర్ల సురేష్**
**-రోడ్డు దాటే సమయంలో విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచన**

**నందిగుంట విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ మార్చి 23** వింజమూరు మండలం నందిగుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సంక్షేమం, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం కింద విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన, శుభ్రమైన, పోషకాహార భోజనం అందుతున్నదా లేదా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి ఎమ్మెల్యే స్వయంగా తెలుసుకున్నారు. భోజనం తయారీ విధానం, వడ్డింపు పద్ధతి, పరిశుభ్రత ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న ఆహార పరిమాణం వంటి విషయాలను జాగ్రత్తగా గమనించారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి, విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమై వారితో కలిసి మధ్యాహ్న భోజనం తిన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో పలకరించి వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు . తరువాత పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలించిన ఎమ్మెల్యే పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా, సురక్షితంగా ఉండేలా అధికారులు మరియు ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు భోజనం తయారు చేసే స్థలాన్ని పరిశీలించి పరిశుభ్రత, ఆహార నాణ్యత, వంటశాల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని ఆదేశించారు. పిల్లల ఆరోగ్యం, భద్రత,



పోషకాహారం విషయంలో రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. అంతేకాక విద్యార్థుల భద్రతకు సంబంధించి కూడా ఎమ్మెల్యే కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా పాఠశాల సమీపంలో రహదారి దాటే సందర్భాల్లో చిన్నారులను అత్యంత జాగ్రత్తతో తీసుకెళ్లాలని, ఉపాధ్యాయులు తగిన పర్యవేక్షణ చేయాలని సూచించారు. విద్యార్థుల భద్రత అన్నది అత్యంత ప్రాధాన్య అంశమని పేర్కొంటూ, ప్రతి చిన్న విషయాన్నీ బాధ్యతతో చూడాలని ఉపాధ్యాయులకు హితవు పలికారు. ఈ ఆకస్మిక తనిఖీల ద్వారా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం, సురక్షితమైన వాతావరణం కల్పించాలనే తన కట్టుబాటును మరోసారి చాటిచెప్పారు.

# అభివృద్ధి పథంలో కోవూరు నియోజకవర్గం

**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**
**- వావిళ్ళ గ్రామంలో 47 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవం.**
**- 56 డ్వాక్రా గ్రూపులకు చెందిన 301 మంది సభ్యులకు స్త్రీ నిధి మరియు బ్యాంకు లింకేజి ద్వారా 3 కోట్ల 74 లక్షల విలువైన చెక్కులన పంపిణీ.**
**- ప్రతి ఇంటి నుండి ఒక మహిళా వ్యాపారవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం.**
**- ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి 'సూపర్ హిట్' చేశాం.**
**- గత 30 ఏళ్లుగా ఎటువంటి కదలిక లేని ఇఫ్కో కిసాన్ సెజ్ లో పరిశ్రమల స్థాపనకుకృషి చేశాం.**
**- పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా యువతకు నైపుణ్యం కల్పించేందుకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రత్యేక స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నాం.**

కోవూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . విడవలూరు మండలం వావిళ్ళ గ్రామంలో 47 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ గురించి ప్రజలకు వివరించారు. వావిళ్ళ గ్రామస్తుల 15 ఏళ్ల నాటి సిసి రోడ్డు కలను 47 లక్షల వ్యయంతో నెరవేర్చామన్నారు. విడవలూరు-వావిళ్ళ కనెక్ట్ రోడ్డు పనుల కోసం 1 కోటి 30 లక్షల రూపాయలు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో 52 లక్షలతో అంతర్గత రోడ్లు, 36 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మించినట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి ప్రభుత్వం 'సూపర్ హిట్' చేసిందన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార సేవలో, మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని చెప్పారు. కాలువల్లో పూడికలు తీయించి ఆయకట్టు పరిధిలోని చివరి ఎకరాకు కూడా సాగునీరు అందేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అనారోగ్య బాధితులకు పెద్ద కొడుకులా అండగా నిలుస్తున్నారని ఆమె కొనియాడారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 800 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 8 కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందించామని తెలిపారు. గత 30 ఏళ్లుగా ఎటువంటి కదలిక లేని ఇఫ్కో కిసాన్ సెజ్ లో పరిశ్రమల స్థాపనకు గట్టి కృషి చేస్తున్నామని, తద్వారా ఉపాధి విప్లవం తీసుకురాబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. సెజ్‌లో నెలకొల్పే పరిశ్రమల్లో స్థానికులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఇప్పటికే పారిశ్రామికవేత్తలను



కోరామని ఆమె వెల్లడించారు. యువతకు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యం కల్పించేందుకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రత్యేక స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రకటించారు. ప్రతి ఇంటి నుండి ఒక మహిళా వ్యాపారవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగానే వావిళ్ళ గ్రామంలోని 56 డ్వాక్రా గ్రూపులకు చెందిన 301 మంది సభ్యులకు స్త్రీ నిధి మరియు బ్యాంకు లింకేజి ద్వారా 3 కోట్ల 74 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. 20 నెలల కూటమి పాలనలో తాగునీరు, రోడ్లు, డ్రైన్లు, స్మశానవాటికలు వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న.మన్నారు. రైతులకు సకాలంలో గోనె సంచులు అందడం లేదని రవాణా సదుపాయాలు కూడా సరిగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తెచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. అధికకారులు మరియు మిల్లర్లతో సమన్వయం చేసుకొని రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నట్టు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ అధికారులు మరియు తెలుగుదేశం, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఫౌండేషన్‌తో విపిఆర్ నేత్ర కంటి వైద్య శిబిరం..!

**-వెలిగండ్లలో విపిఆర్ నేత్ర సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..!**

**కుమ్మర కొండూరు మార్చి 23** కొండాపురం మండలం వెలిగండ్ల గ్రామంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్న విపిఆర్ నేత్ర సేవా కార్యక్రమం లో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అమూల్యమైన వైద్య సహాయం అందిస్తూ, కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఒకేచోట అత్యాధునిక పరికరాల సహాయంతో సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు కంటి చూపు మందగించడం, మసక చూపు, కంటి నొప్పులు, వయస్సు కారణంగా వచ్చే దృష్టి సమస్యలు వంటి అనేక సమస్యలను నిపుణులైన వైద్యులు గుర్తించి, తగిన సలహాలు అందిస్తున్నారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడం ద్వారా వారి దైనందక జీవితాలలో మార్పులు తీసుకొస్తున్నారు. అంతేకాకుండా, శస్త్రచికిత్స అవసరమైన రోగులను గుర్తించి వారికి తగిన వైద్యసదుపాయాలు కల్పిస్తూ, అవసరమైన శస్త్రచికిత్సలు చేయించేలా చర్యలు తీసుకోవడం ఈ సేవా కార్యక్రమం యొక్క మరొక గొప్ప విశేషం. సాధారణ పరీక్షలతో ముగియకుండా, రోగి పూర్తిగా కోలుకునే వరకు సహకారం అందించే విధంగా ఈ కార్యక్రమం ముందుకు సాగడం మరింత అభినందనీయం. ఇది కేవలం వైద్య శిబిరం మాత్రమే



కాకుండా, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మానవతా సేవగా నిలుస్తోందనీ అన్నారు. "సర్వేంద్రియానాం నయనం ప్రధానం" అనే సూక్తికి తగినట్లుగా, మనిషి జీవితంలో చూపు ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ ఈ కార్యక్రమం నిజమైన అర్థంలో సార్థకతను చేకూరుస్తోంది. చూపు సమస్యలతో బాధపడుతున్న అనేక మందికి మళ్లీ స్పష్టమైన ప్రపంచాన్ని చూపిస్తూ, వారి జీవితాల్లో కొత్త ఆశలను నింపుతోంది. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఫౌండేషన్ చేపడుతున్న ఈ మహోన్నత సేవా కార్యక్రమం ప్రజల హృదయాల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించుకుంటూ, సేవాభావానికి అద్భుత నిదర్శనంగా నిలుస్తోందనీ తెలిపారు.

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Bulidings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buldings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.